## త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం



2


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)

శుక్రవారం 30 ఆగష్టు 2024 | తెలంగాణరాష్ట్రప్రభుత్వగుర్తింపుపొందినమీడియాసంస్థ


# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి.. చెక్కులు అందజేసిన ఎంపీ రఘురాంరెడ్డి

- అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- స్థానిక ఎమ్మెల్యేతో కలిసి రూ.13 లక్షల చెక్కుల పంపిణీ

వనం నాగయ్య, కెరటం న్యూస్

ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్యసేవలు పొందిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం గురువారం స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకే వెళ్లి అందజేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి చంద్రుగొండ మండలంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దుద్దుకూరు, దామరచర్ల, అయ్యానపాలెం, చంద్రుగొండ, బెండలపాడు, తిప్పనపల్లి తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.. వారి ఆరోగ్య వివరాలు మిగతా 2లో..





## 79.40 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం..



- విధుల పట్ల నిర్లక్ష్యం తగదు.
- త్వరలో డయాలసిస్ యూనిట్ ని అందుబాటులోకి తెస్తాం
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని
- ఇన్ పేషంట్ రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

5

## వ్యవహారిక భాషకు తొలి అడుగు గిడుగు




3

## పండుగలా డిప్యూటీ సీఎం తనయుడి పుట్టిన రోజు వేడుకలు

3



# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి.. చెక్కులు అందజేసిన ఎంపీ రఘురాంరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గంలో 157 మందికి మొత్తం రూ. 13.50 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని..అన్ని రకాలుగా ఆదుకుంటామని అభయం ఇచ్చారు.

**స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపీ రామసహయం**

అశ్వారావుపేటలో రూ.3 కోట్ల నిధులతో నిర్మించనున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భూమి పూజ చేశారు. వానలో సైతం శంకుస్థాపన కు వచ్చిన విద్యార్థులను ఎంపీ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ..క్రీడా వేదికను అన్ని అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని, ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్టు నిర్మిస్తామని, క్రీడా అంశంలో కేంద్రం నుండి అన్నిరకాలుగా నిధులు తెస్తానని అన్నారు.

**విద్యార్థులతో కలిసి..**

పలు పాఠశాలల విద్యార్థులతో కలసి తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం లో పాల్గొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమాల్లో.. జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి పరంధామ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, నాయకులు జూపల్లి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, తుమ్మ రాంబాబు, చిన్నిశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్స్ మెస్ చార్జీల పెంపుకోసం 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా: కేవిపిఎస్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, మెడికల్ క్యాంప్ లు పెట్టాలని, కనీస సౌకర్యాలు మెరుగు పరచాలని కోరుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం కేవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ హాస్టల్ యాత్ర కేవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించిందన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలు పెరిగిన ధరలకు సరిపోక నాసిరకం భోజనం పెడుతున్నారని చెప్పారు. హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు 2500రూ. లకు పెంచాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు



పెంచాలన్నారు విద్యార్థుల ప్యాకెట్ మణి 1000రూ. లు పెంచుతూ జీవో విడుదల చేయాలన్నారు. మెనూ అమలు, మెస్ చార్జీలు ప్యాకేట్ మని కోసం సెప్టెంబర్ 2న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు దళిత గిరిజనులకోసం చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ కు ఏడాది గడిచిందని, ప్రభుత్వం ఏర్పడి 9నెలలు గడిచిందన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం కోసం 2000 కోట్ల రూపాయలు బడ్జెట్లో ప్రకటించారని కానీ ఆ పథకం అమలుకు మార్గదర్శకాలు రూపొందించలేదన్నారు. దళితుల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు సాంఘీక సంక్షేమ మంత్రిని నియమించాలన్నారు. ఎస్సి ఎస్టీ కేసులలో బాధితులకు నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. తక్షణమే పెండింగ్ ఎక్స్ గ్రేషియో చెల్లించాలన్నారు 2018 సం.రం నుండి ఎస్సి కార్పోరేషన్ రుణాలు పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే పెండింగ్ రుణాలు విడుదల చేయాలన్నారు. సాంఘీక సంక్షేమ మంత్రి లేకుండా దళితుల సంక్షేమం గురించి కాంగ్రెస్ ప్రగల్భాలు పలుకుందని విమర్శించారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల సాగర్, జిల్లా నాయకులు ఎస్ కె సైదులు, నాగటి సురేష్, కర్లకుంట నరేష్, బందేల కల్యాణ్, జెర్రిపోతుల కిరణ్, వెల్తురు రామనాధం తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం

**ఖమ్మం ఎడ్యుకేషన్ కెరటం న్యూస్:** భారత మేటి హాటి హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా ఈ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే గాక క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి



మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాసానిని పరామర్శించిన కూనంనేని



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య తీవ్ర అనారోగ్యంతో ఖమ్మంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాసాని ఐలయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఐలయ్యను పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం నాయకులు కె. నర్సయ్య తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:**గురువారం చింతకాని మండల కేంద్రంలో... తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క,మరియు తెలంగాణ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.గారి సిఫార్సుతో.. సుమారు 15 లక్షల రూపాయలతో మంజూరైన చెక్కులను మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. చింతకాని మండల ఎంపీపీ కోపూరి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపిటీసీ బొర్రా ప్రసాద్, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం,మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా,ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, ఆర్కే,(కంచుముర్తి రామకృష్ణ) చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే అబ్దుల్ మజీద్, ఆలస్యం బసవయ్య, గొర్రె మచ్చు ఈశ్వరమ్మ,మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవహారిక భాషకు తొలి అడుగు గిడుగు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** తెలుగు భాష వ్యవహారిక రూపాన్ని సంతరించుకోవడం కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యవహారిక భాష ఉద్యమ స్ఫూర్తి గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వ్యవహారిక భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వ్యవహారిక భాష ఉద్యమం కారణంగానే తెలుగు భాష యొక్క విస్తరణ పెరిగిందని విద్యార్థులకు తెలుగు భాష పట్ల మక్కువ సులభంగా నేర్చుకోగలిగిన స్థాయి అందాయని అందుకు కృషి చేసిన మహానుభావులకు నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష పట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండాలని ఎన్ని ఇతర భాషలు నేర్చుకున్న మాతృభాష యొక్క స్థాయి ఎన్నడు తగ్గదని మాతృభాషలో ప్రావీణ్యం లేని వారికి ఇతర భాషల పట్ల పాండిత్యం అవ్వదని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్వరంతో మృతిచెందిన చిన్నారి కుటుంబానికి మార్పు చేయూత



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల జ్వరంతో బాధపడుతూ మృతి చెందిన ఐదేళ్ల చిన్నారి సిద్దిక్ కుటుంబానికి మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కు చెందిన కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబం అక్బర్, నూర్జహాన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండో కుమార్తె సిద్దిక్ (5) ఆ జ్వరంతో బాధపడుతూ ఆగస్టు 24వ తేదీన మృతిచెందినది. ప్రస్తుత సమయంలో కూలీ పనులకు బయటకి వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నామని ఎవ్వరైనా సహాయం చేయాలని చిన్నారి తల్లిదండ్రులు కోరడంతో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత వారి ఇంటికి వెళ్ళి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆదారి ప్రేమ్ కుమార్, కుదురుపాక సుధాకర్, ఈలప్రోలు ప్రశాంత్, బత్తుల నాగార్జున, షేక్ మీరా, జానీ, అజిత, కారుమంచి మురళి, చిన్నారి తల్లిదండ్రులు నూర్జహాన్, అక్బర్, అక్క సన తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా డిప్యూటీ సీఎం తనయుడి పుట్టిన రోజు వేడుకలు

- **తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం**
- **పలు చోట్ల ప్రత్యేక పూజలు, అన్నదానం**

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ నందిని తనయుడు యూత్ ఐకాన్, యంగ్ డైనమిక్ లీడర్ సూర్య విక్రమాదిత్య జన్మదినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. చింతకాని మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్నా ఆవరణంలో యువ నాయకులు యూత్ ఐకాన్ మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదినోత్సవం సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



కేక్ కట్ చేసి యువ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేపట్టారు. అనంతరం మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు చోట్ల ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ వీరభద్ర నాయక్, వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, ఎస్సై నాగుల మీరా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప, ఆర్కే(కంచుమర్తి రామకృష్ణ) చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే అబ్దుల్ మజీద్, ఆలస్యం బసవయ్య, గొర్రె మచ్చు ఈశ్వరమ్మ,మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్రుల, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆశ వర్కర్స్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో జరిగిన గడ్డం రామయ్య కుమారుని వివాహ వేడుకకు, ఖమ్మం నగరంలో జరిగిన యమ్మని ఉపేందర్ కుమార్తెల పుష్పాలంకరణ వేడుకకు, కిలారు బలరాం దశదిన కర్మకు హాజరైయ్యారు. ముదిగొండ మండలం వెంకటాపురంలో జరిగిన తోటమల్ల రాములు కుమారుని వివాహ వేడుకకు హాజరైయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలతో




పాటు రూ.50వేలు విలువచేసే ఏసీని ముదిగొండ మండల నాయకులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో కానుకగా అందజేశారు.

**రూ.2.50లక్షల ఎల్ ఓ సి అందజేత...**

ఖమ్మం నగరం త్రీటౌన్ ప్రాంతానికి చెందిన సీతా సత్యం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా అతనికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి సిఫారసుతో మంజూరైన రూ. 2.50లక్షలఎల్ ఓ సి ని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందించారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు.

# నర్సరీ చట్టం నియమ నింబదనలు పాటించాలి

- **జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూధన్**

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వంవారు కల్తి నారుని అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్ధీకరణ 2017 గురించి వివరించారు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూధన్ వివరించారు. తేది.29.09.2024 నాడు రఘునాధపాలెం రైతు వేదిక నందు నర్సరీ చట్టంపై అవగాహన సదస్సు లో జిల్లాలోని నర్సరీ యజమానులకు పలు సూచనలు చేసినారు. నర్సరీ చట్టం 2017 ప్రకారం లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహించకూడదు ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. నర్సరీలలో పలు మేలైన యాజమా





న్య పద్ధతులు, సూచనలు మరియు నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలి. రైతుకు సంబంధించిన విత్తనాలు, విత్తిన వాటికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి. నర్సరీ రిజిస్టర్లు (5 రిజిస్టర్లు) పూర్తి వివరాలతో మెయింటెన్ చేయాలి. నర్సరీ లైసెన్స్ నంబరుతో ముద్రించిన బిల్లు మాత్రమేకొనుగోలుదారుకు / రైతులకు ఇవ్వాలి. నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలతో నారు పోసిన వారి పై రూ.50,000-/ (అక్షరాల యాబై వేల రూపాయలు మత్రమే) జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు కూడా విధించి, నర్సరీ లైసెన్సును శాశ్వతంగా రద్దుపరిచి నర్సరీని మూసివేయబడును. ఈ సదస్సు లో సహాయ వ్యవసాయ అధికారి శ్రీ కొంగర వెంకటేశ్వర రావు రావు, ఉద్యాన అధికారి శ్రీ జి.నగేష్ అలాగే నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

# నెలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బిజెపి నేత తాండ్ర వినోద్ రావు

**నేలకొండపల్లి కెరటం న్యూస్ :** బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు నెలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్ మరియు బీజేపీ మండల కమిటీ తో సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు, వైద్య సిబంది, వైద్యం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు, విషజ్వరాలు ఉన్న నేపథ్యంలో రాష్ట్ర



ప్రభుత్వనికి ముందు చూపు లేకపోవడం బాధాకరం అన్నారు, రోగులకు సరిపడ బెడ్లు లేకపోవడం వల్ల రోగులు ఒక్కో బెడ్డుకు ఇద్దరు చొప్పున ఉన్నారని, బెడ్డులు 30 నుంచి 100 కు పెంచాలని అంతేకాక వైద్య సిబ్బందిని పెంచాలని, వైద్య పరీక్షలకు సంబందించి సామాగ్రి అందుబాటులో ఉంచాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మన్నే కృష్ణ రావు, సయ్యద్ మోహినూద్దీన్, షేక్ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




క్రీడాకారులను సత్కరించారు పరిటాల జ్వాలిత్ , పర్శ వన్నిక లను జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి, సెక్షన్ ఇంజనీర్ సురేందర్ లు సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు మహమ్మద్ మతిన్ జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సర్దార్ పటేల్ స్టేడియం నందు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి అందులో టేబుల్ టెన్నిస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు ఉత్తమ క్రీడాకారులను జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్ అభినందించారు.

# టేబుల్ టెన్నిస్ జిల్లా జట్టుఎంపిక



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈనెల 30వ తారీకు నుంచి హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపిన పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లకు జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్ దుస్తులు సమర్పించి విద్యార్థులకు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# సీపీఎం సానుభూతిపరుడు తిరుమలయ్య మృతి

## నివాళులర్పించిన సీపీఎం నాయకులు



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరుడు వెన్ను తిరుమలయ్య (80) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. వెన్ను తిరుమలయ్య మృతదేహాన్ని సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు సందర్శించి తిరుమలయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. తిరుమలయ్య-సుగుణమ్మ దంపతులకు పిల్లలు లేకపోవడంతో తిరుమలయ్య అన్న అప్పయ్య కుమార్తె ధనమ్మను దత్తత తీసుకున్నారు. తిరుమలయ్య మృతదేహానికి ధనమ్మ తలకొరివి పెట్టారు. మృతునికి భార్య సుగుణమ్మ ఉన్నారు. తిరుమలయ్య మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సీపీఎం సీనియర్ నాయకులు సిద్దినేని కోటయ్య, యల్లంపల్లి నాగయ్య,రంజాన్, పగిడిపల్లి ఉపేందర్, జక్కంపూడి సైదులు, సిద్దినేని పున్నయ్య, వేగినాటి చిన్నా, వెన్ను రమేష్,కృష్ణ, ఫ్రాన్సిస్ తదితరులు ఉన్నారు.

# నవరాత్రి ఉత్సవాల మండపానికి కర్రపూజ

## పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో జరుపనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు నిర్మించనున్న మండప నిర్మాణ పనులకు డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కర్రపూజ చేసి, పనులను ప్రారంభించారు. మైసమ్మతల్లి దేవాలయం పూజారి సుమన్ శాస్త్రి ఆధ్వర్యంలో మైసమ్మతల్లికి, గణేశు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఆదిదేవుడైన గణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే, అంతా శుభం జరుగుతుందన్నారు. గణపతిని స్మరిస్తేనే సర్వవిఘ్నులు తొలగుతాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరు కిరణ్, కందుకూరి రాము, తేజ (ఫ్లెక్సీ), సీతమ్మ, మాచవరపు లక్ష్మి, మసనం అపర్ణ, గోసు కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 2,4వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో బీకాం లో కె.మానస 9.07, జి.గోపిక 8.66, ఒ.శ్రీ దివ్య 8.10పాయింట్లు సాధించారన్నారు.అదేవిధంగా బీఎస్సీ (ఎం)లో ఏ.లక్ష్మీ నాగ సాయి మేఘన 8.29,బీఎస్సీ(బి)లో వి హారిక 8.80, వి.నిఖిల్ 8.38,ఎస్. సునీత 8.08 మార్కులు సాధించారని వెల్లడించారు. అదేవిధంగా బిఎ లో ఎస్.డి. సమ్రీన్ 7.90, నికత్ తజిన్ 7.70, ఎన్. మహేందర్ 7.56, ఎస్.డి.ఇఫ్తేజం 7.50పాయింట్లు సాధించి ఆర్జేసి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించి ందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను ఆదిలాబాద్ మున్నూరుకాపు ప్రముఖులు శాలువాతో సత్కరించారు.మున్నూరుకాపు సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల విఠల్, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కమ్మాల సంతోష్, సంయుక్త కార్యదర్శులు వడ్డాలపు విఠల్,కమతం శ్రీనివాస్,యూత్ లీడర్స్ కష్టాల అరుణ్ కుమార్,రొడ్డా నిఖిల్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

# 79.40 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం..

- **విధుల పట్ల నిర్లక్ష్యం తగదు.**
- **త్వరలో డయాలసిస్ యూనిట్ ని అందుబాటులోకి తెస్తాం**
- **పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి**
- **కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**
- **ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని**
- **ఇన్ పేషంట్ రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.**

**కొత్తగూడెం, ఆగష్టు29(కెరటం ప్రతినిధి):** రూ.79.40 లక్షల డీఎంఎఫ్ట నిధులతో పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు




చేస్తున్నట్లు, అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగుల వద్దకు వెళ్లి అన్ని వార్డులు కలయ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎంఎల్ఏ కూనంనేని మాట్లాడుతూ త్వరలో డయాలసిస్ యూనిట్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని తెలిపారు. ఆసుపత్రిలో మరింత సేవలందించేందుకు నూతన బిల్డింగులు ఇతర సేవల కోసం 10 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా అన్ని సౌకర్యాలు కల్పించడానికి తాను కృషి చేస్తున్నట్లు అదే విధంగా వైద్యులు కూడా ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగిరాల సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, మన్యం వెంకన్న, శనగారాపు శ్రీనివాస్, జకరయ్య, వైఎస్ గిరి, వలపు యాకయ్య, కొంగర అప్పారావు, సత్యనారయణ, ఆదినారాయణ, వైద్యులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** రేగుల గూడెం గ్రామపంచాయతీ కార్మికుడు ఏపె శ్రీను అనారోగ్యంతో ఖమ్మంలో ఆసుపత్రిలో బుధవారం మరణించారు. మృతదేహాన్ని రేగుల గూడెంలోని తన నివాసంలో ఉంచగా సిఐటియు మరియు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ సీనియర్ సింగరేణి మండల కమిటీ ప్రతినిధి బృందం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి పూలు జల్లి నివాళు లర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా యూనియన్ మండల అధ్య క్షులు ఎస్కే హుస్సేన్ అధ్యక్షతన సంస్మరణ కార్యక్రమం జరగగా ఒక నిమిషం మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటి యు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ ఏపె శ్రీను విధినిర్వహణలో నీతి, నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు చేదోడు వాదోడు గా ఉంటూ విధులను నిర్వహించేవాడ ంతోపాటుగా కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై సంఘం కార్యక్ర మాల్లో సమావేశాల్లో రెగ్యులర్గా పాల్గొ నడం ఆయన యొక్క సంఘం పట్ల ఉన్న విధేయతకు నిదర్శనమని కొని యాడారు. మల్టీపర్పస్ విధానం పేరు తో కార్మికులకు శ్రమను దోచుకోవ డమే కాకుండా ప్రభుత్వాలు పిఎఫ్ ఈఎస్ఐ పర్మినెంట్ సౌకర్యాలు లేక రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామపంచాయతీ కార్మికులకు పాత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన సరైన టైంలో అనారోగ్యానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతూ ట్రీట్మెంట్ లేట్ కావడంతో శ్రీను ఇబ్బందులు పడ్డాడని చనిపోయినప్పుడు దాన ఖర్చులకు 5000 ఇవ్వటం మినహా ప్రభుత్వం నుంచి డిపార్ట్మెంట్ నుంచి ఎలాంటి సహకారం అందడం లేదని కార్మికులు చనిపోతే వారి కుటుంబాలు భవిష్యత్తు ఏమిటో అర్థం కాని స్థితిలో ఉన్నదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి స్కీం వర్కర్స్,కాంట్రాక్టు బేసిక్ లో పనిచేస్తున్న కార్మికులకు, మల్టీపర్పస్ వర్కర్స్ కి పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కె నరేంద్ర కోరారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు బోల్ల కొమరయ్య, మూడు హిట్లర్, బానోతు మోతి ,సూర్యం, వజ్జా భాస్కర్, ఆధర్ల.గౌతం, అచ్చయ్య ,రాధా ,నంద, రాందాసు, కోటేశు ,చల్ల నాగేష్ అర్జున్ రావు,భద్రం, నాగరాజు, ఆధార్ల శ్రీను,మురళి, కే లోతు.సురేందర్ తదితరులతోపాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ముదిగొండలో ఘనంగా మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు



**ముదిగొండ, కెరటం న్యూస్:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలను ముదిగొండ మండల ప్రచార కమిటీ చైర్మన్,మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి కొండూరి రామాంజనేయులు ఆధ్వర్యంలో మండలం లోని న్యూ లక్ష్మీపురం, సువర్నాపురం యువతతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో కంచం గోపి, చింతపల్లి శ్రీను, షేక్ ఖఫ్, బత్తుల హరి, తుమ్మ మనోహర్, బుయ్య మహేష్, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, జంగిలి నవీన్ తదితరులు ఉన్నారు.

ముదిగొండ మండలయూత్ కాంగ్రెస్ అభ్యర్థి దొంతగాని నాగరాజు ఆధ్వర్యంలో సూర్య విక్రమ్ ఆదిత్య పుట్టినరోజు వేడుకలను ఎడవల్లి గ్రామంలో ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని రాంబాబు గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగాని కాశయ్య ముదిగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరకల శివ దొంతగాని ప్రసాద్ వల్లాల మధు తిప్పర్తి నాగరాజు మరియు యువజన నాయకులు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.